
సిద్దిపేట సంగారెడ్డి మెదక్
మంగళవారం 25 నవంబర్ 2025 | పేజీలు : 10





## నేడు శివ్వంపేట కు పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ రాక

శివ్వంపేట మండల కేంద్రంలో భక్తజనుల నీరాజనాలు అందుకుంటూ అనతి కాలంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పూజలు అందుకుంటున్న శ్రీ భగలాముఖి శక్తి పీఠంలో నూతనంగా నిర్మించిన యాగశాల ప్రారంభోత్సవానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, మైనంపల్లి హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరవుతున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ తెలిపారు. **శివ్వంపేట ప్రజాజ్యోతి**




# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది

- మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం 500 కోట్ల రుణాలు
- ఇందిరా మహిళ శక్తి ద్వారా చీరల పంపిణీ
- లక్షలాది కుటుంబాలకు లబ్ధి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 2లో

# రెవెన్యూ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలో సోమవారంనాడు పలు అభివృద్ధి కార్యక్రమంల్లో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. సిర్గాపూర్ మండలం ఏర్పడ్డ నాటి నుండి ఇప్పటి వరకు అద్దె భవనంలో తహసీల్దార్ కార్యాలయం అద్దె  భవనం కొనసాగించారు. ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి ప్రత్యేక చొరవతో మండల కేంద్రంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రినీ మరమత్తులు చేయించి దాన్ని ఉపయోగంలోకి తీసుకోవడం తో మండల రెవెన్యూ భావనంగా మార్చి  ప్రారంభించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోనీ ఉర్దూ పాఠశాలకు వెళ్ళే దారి కొరకు నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రైతు వేడుకలో ఇందిరమ్మ చీరాల పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కొద్దిగా ఆలస్యం ఐనా తెలంగాణ ఆడబిడ్డలకు నాణ్యతతో కూడిన చీరలను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో హామీ ఇచ్చారు. దానికి అనుగుణంగా ఇచ్చిన మాట ప్రకారం పేదింటి ఆడబిడ్డకు నేడు చీరలు పంపిణి చేస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, స్వయం సహాయక సంఘాల ద్వారా  మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళలను ఆర్థిక బలోపేతం చేసేందుకు ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుంది, బిఆర్ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో  8 లక్షల కోట్లు అప్పు చేశారు. అభివృద్ధి మాత్రం జీరో చేశారు, రానున్న స్థానిక సౌంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రభుత్వానికీ  బాసటగా నిలిచి గ్రామాల్ని మరింత అభివృద్ధి వైపు వెల్లేల మనకు మనమే తొడ్పాటు చేసుకోవాలన్నారు.



మిగతా 2లో



## వందేమాతరం 150 సంవత్సరాల సంబరం

**అందోలు, నవంబర్24, ప్రజాజ్యోతి:**
అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్టిపల్లి మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ లో సోమవారం వందేమాతరం 150 సంవత్సరాల సంబరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం లో అందోల్ నియోజకవర్గ బిజెపి పార్టీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం పోషించిన పాత్రను స్మరించుకునే ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం తన అదృష్టం అన్నారు. ఈ నెల 7న ప్రారంభమైన వందేమాతరం 150 వసంతాల సంబరాలు సంవత్సరం పాటు కొనసాగనున్నాయని తెలిపారు. 1950లో భారత జాతీయ గీతంగా స్వీకరించిన ఈ గీతం ముఖ్య ఉద్దేశం జాతీయ ఐక్యతను పెంపొందించడమే అన్నారు. జాతీయ సమైక్యతను పెంపొందించే పూర్తి గేయాన్ని ప్రతీ విద్యార్థి నేర్చుకొని జాతి సమైక్యతకు కట్టుబడి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ భూమయ్య, వట్పల్లి మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ అనిల్, శివమూర్తి, వెంకట్రావు, రాజు, సంగమేశ్వర్ పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

### 161 హైవేపై రాంగ్ రూట్ వద్దు: సీఐ వెంకట్ రెడ్డి

**సిర్గాపూర్/కల్హేర్ నవంబర్ 24(ప్రజాజ్యోతి):**
సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ... కల్హేర్ మండలంలోని 161వ జాతీయ రహదారిపై వాహనదారులు రాంగ్ రూట్ లో ప్రయాణించ వద్దని సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. మాసన్ పల్లి, మహదేవ్ పల్లి, నిజాం పేట వరకు ఉన్న ఈ హైవేపై వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కోరారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.



# నేడు పండుగ వాతావరణంలో వడ్డీ లేని రుణాల పంపిణీ

### కలెక్టర్ పి ప్రావీణ్య వెల్లడి.. విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

**సంగారెడ్డి , నవంబర్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు మంగళవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో వడ్డీ లేని రుణాలు అందించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు , ఏం ఎల్ సి, ప్రజాప్రతినిధుల సమక్షంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏకకాలంలో వడ్డీ లేని రుణాలు పండగ వాతావరణం లో పంపిణీ జరిగేలా విస్తృత ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయం నుండి మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, తదితరులతో కలిసి ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 25వ తేదీ మంగళవారం అన్ని అసెంబ్లీ




నియోజకవర్గాలలో వడ్డీ లేని రుణాలు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, పి డి ఆర్ డి ఏ జ్యోతి, అదనపు డిఆర్డిఓ సూర్యారావు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా లో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పై స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో వడ్డీ లేని రుణాల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. రుణాల పంపిణీ కార్యక్రమాలను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని వారికి ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలోని 15926 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.16.78 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మంగళవారం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలంగాణ ప్రభుత్వ అభిమతానికి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా పండగ వాతావరణం లో జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమంలో మండల గ్రామ మహిళా సమాఖ్యల ప్రతినిధులు అందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా వేలాదిమంది మహిళలకు ఆర్థిక భారం తగ్గి మరింత ఆత్మవిశ్వాసంతో ఆర్థిక అభివృద్ధి సాధనకు మార్గం సుగమం అవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది

**అల్లాదుర్గం నవంబర్ 24 (ప్రజాజ్యోతి)** మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఐబి చౌరస్తాలో అందోల్ నియోజకవర్గం లోని రేగోడు, టేక్మాల్ తో పాటు అల్లాదుర్గం మండలాలకు సంబంధించి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం 500 కోట్ల రుణాలు బ్యాంకు లీకేజి ద్వారా రుణాలు అందించడం జరిగిందన్నారు. ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, 13 కోట్ల రూపాయలు 1,26,000 వేల కుటుంబాలకు అందించామన్నారు. జిల్లాలో తొమ్మిది వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, మహలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తో పాటు అనేక సంక్షేమ పథకాలు మహిళలకు అందించి కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఇందిరా మహిళ శక్తి ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం పండుగల ఊరూర నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు గౌరవం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటేశ్వరులుగా తీర్చిదిద్దేల మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు గ్రామీణ ప్రాంతాలలో చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, పట్టణ ప్రాంతాల్లో మార్చి ఒకటి నుండి చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ%శీ% చేస్తున్న ఈ కార్యక్రమాలు లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో రమాదేవి, వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి, తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి, అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, దిగంబర్ రావు, నిమ్మ రమేష్ పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సిర్గాపూర్ నవంబర్ 24(ప్రజాజ్యోతి):**
అక్కడి నుండి గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నార అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉంటే తన దృష్టికి వెంటనే తీసుకు రావాలని వెంటనే సమస్యలను పరిశించడానికి నేను కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి విద్యార్థులకు హామీ ఇచ్చారు. అక్కడి నుండి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వైద్యం పట్ల విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, రోగుల పట్ల డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది వెంటనే స్పందించి వైద్యం అందించాలని, విధులకు సమయపాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తహసీల్దార్ కిరణ్ కుమార్, నాయబ్ తహసీల్దార్ హేమంత్, ఆర్ఐ మదన్, ఎంపీడీఓ, యాదవ్ రెడ్డి, శ్రీనివాస్ రావ్ పాటిల్, మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి, మండల కాంగ్రెస్ పీరప్ప, జైరాజ్, కిషోర్, సాబెర్, అబ్రార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## 4వ తరగతి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు విడుదల చెయ్యాలి

**నారాయణఖేడ్ నవంబర్ 24 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా షెడ్యూల్ కులాల వసతి గృహాల్లో 4వ తరగతి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు ప్రభుత్వం విడుదల చెయ్యాలని సంగారెడ్డి ఎస్సి డి డి జిల్లా అధికారి అఖిలేష్ రెడ్డి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు వారి కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు. 8నెలల పెండింగ్ జీతాలు ఉండగ ,ఐదు నెలల జీతాలు మాత్రమే పడ్డాయాని, పెండింగ్ లో ఉన్న 3నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని కోరారు. అంబేద్కర్ ఏజెన్సీ కరీంనగర్ వారు మాకు రావాల్సిన అమౌంట్ లో తక్కువ అమౌంట్ వేశారన్నారు. మిగతా అమౌంట్ కూడా మీ చొరవతోమాకు మీగుతా డబ్బులు వెయ్యాలన్నరు. ఈ కార్యక్రమం లో రవి,ఎ ఎస్ డబ్ల్యూ శంకర్, ఆంబోజి, గంగారాం, శ్రీను, అర్జున్, రాజు,మల్లేష్,పెంటయ్య, సప్న,మమత, ,రాదామని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి 76 దరఖాస్తులు



**సంగారెడ్డి , నవంబర్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 76 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ప్రజల సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , మాధురి డి.ఆర్.ఓ పద్మజ రాణి సంబంధిత శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలే అండగా ఉంటా.. చంద్రశేఖర్ రెడ్డి



**నారాయణఖేడ్ నవంబర్ 24 ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా ఖేడ్ మండల వెంకటాపూర్ కిషన్ నాయక్ తండా గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమ్రే నాయక్ అనారోగ్యంతో రాత్రి మృతి చెందిన విషయం తెలుసుకొని స్వగ్రామం కిషన్ నాయక్ తండాకు శుక్రవారం ఎమ్మెల్యే సోదరులుపట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి దైర్యం గా ఉండాలని తెలిపారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పునాదిరాళ్లని కష్టసుఖాల్లో తోడుంటానని తెలిపారు. రాంచేందర్ మాజీ ఎంపీటీసీ. కిషన్ రాథోడ్, రవి, విఠల్ నాయక్ మాజీ సర్పంచ్, విఠల్,ఫుల్ సింగ్ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

# విద్యార్థి సంఘాల ఎన్నికలు-ఆవశ్యకత

**అందోలు, నవంబర్24, (ప్రజాజ్యోతి):**

చదువుకుంటూనే సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకుంటూ అసాంఘిక శక్తులపై పోరాటం చేసేవాడు విద్యార్థి. అతని నిస్వార్థపు ఆలోచనలు, చర్యలు దేశ నిర్మాణానికి, ప్రగతికి దోహదం చేస్తాయి. తెలంగాణ రాష్ట్ర విద్యాకమిషన్ తన సిఫారసులలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, అప్పుడే యూనివర్సిటీలు ప్రజాస్వామ్య భావాలతో ఉంటాయని తన నివేదికలో పేర్కొంది. దీంతో రాష్ట్రంలో మళ్లీ విద్యార్థి సంఘాల ఎన్నికల గురించి చర్చ మొదలైంది. తెలంగాణాలో ఉన్నత, సాధారణ విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు గత దశాబ్దంగా నిలిచిపోయిన స్థితి ఎవరికీ తెలియని విషయం కాదు. విద్యార్థుల రాజకీయ శక్తిని చూసి భయపడే ప్రభుత్వాలు, యూనివర్సిటీలు ఈ ఎన్నికలను నిషేదించడం వలన క్యాంపసుల్లో ప్రజాస్వామ్య వాతావరణం క్షీణించింది. విద్యార్థి సంక్షేమానికి, విద్యా నాణ్యతకు, క్యాంపస్ హక్కుల రక్షణకు ఎన్నికైన ప్రతినిధులు అవసరమన్న వాస్తవం మరింత స్పష్టమవుతున్నది.

విద్యార్థి సంఘాలు అనేవి కేవలం రాజకీయ పోటీ వేదికలు కాదు, అవి విద్యార్థుల ప్రతిరోజు సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య వేదికలు. హాస్టల్, ఫీజులు, ట్రాన్స్పోర్ట్, ప్రయోగశాల సామగ్రి, భద్రత, లైబ్రరీ సదుపాయాలు, స్కాలర్షిప్లు వంటి అనేక అంశాలు ఎన్నికైన సంఘాలు ఉన్నప్పుడు మాత్రమే పారదర్శకంగా చర్చలకు వస్తాయి. ప్రధానంగా రాష్ట్రంలో ఎన్నికలను నిషేధించిన తర్వాత విద్యారంగంలో అనేక మార్పులొచ్చాయి. విద్యార్థి సమస్యలు అణచివేయబడ్డాయి. యూనివర్సి టీలు, విద్యలో ప్రభుత్వాల ఏకపక్ష నిర్ణయాలు పెరిగాయి. క్యాంపసుల్లో భయానక వాతావరణం పెరిగింది. విద్యరంగంలో పెరుగుతున్న ప్రయివేటికరణ, విద్య వాణిజ్యీకరణకు వ్యతిరేకంగా స్వరాలు బలహీనపడ్డాయి. ప్రతీ ప్రభుత్వానికి విద్యార్థి నాయకత్వంపై ఒక భయం ఉంటుంది. ఎందుకంటే క్యాంపసంల్లో చైతన్యం పెరిగితే, అది ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తుందని. తెలంగాణలో కూడా అదే జరిగిందన్నది వాస్తవం. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల నుంచి, విద్యా బడ్జెట్ కోతల వరకు అనేక అంశాలపై విద్యార్థి లోకం వీధుల్లోకి రాకుండా నిలుపుదల చేయడానికి ఎన్నికలను రద్దుచేసింది.

క్యాంపసుల నుండే అనేక మంది విద్యార్థి నాయకులు దేశ రాజకీయాల్లో నాయకులుగా ఎదిగారు. యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘ నేతలుగా ఎదిగిన అనేకమంది దేశానికి ప్రధానులు, రాష్ట్రపతులు, ఆయా రాష్ట్రాలకు సీఎంలుగా ప్రజలకు సేవలందించారు. ప్రస్తుతం సెంట్రల్ వర్సిటీలు, కొన్ని రాష్ట్ర విశ్వవిద్యా లయాల్లో తప్పితే ప్రభుత్వాలు విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించడంలేదు. దీంతో సమాజానికి, దేశానికి నిస్వార్థంగా పనిచేసేందుకు రాజకీయాల్లోకి వచ్చే నాయకులు తగ్గిపోతున్నారు.



1980-85 మధ్యకాలంలో వివిధ రాష్ట్రాల్లోని విశ్వ విద్యాలయాల్లో జరిగిన కొన్ని హింసాత్మక సంఘటనల వల్ల విద్యార్థి సంఘ ఎన్నికలను ప్రభుత్వాలు రద్దుచేశాయి. తర్వాత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం మాజీ ఎన్నికల అధికారి జె.ఎం. లింగ్డో అధ్యక్షతన ఒక కమిటీ వేసింది. 2006 సెప్టెంబర్లో ఆ కమిటీ ప్రతిపాదించిన రిపోర్టును అమలు చేయాలని యూనివర్సిటీలకు, కాలేజీలకు సుప్రీం కోర్టు సూచించింది. దీంతో కేంద్ర విశ్వవిద్యాలయాలైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ, కేరళ, పశ్చిమబెంగాల్, అస్సాం, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లోని వర్సిటీల్లో కొన్నిచోట్ల మాత్రమే విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఎనబై దశకంలో విద్యార్థి సంఘం ఎన్నికలు విద్యార్థుల ఆలోచనలను మెరుగుపరిచి, అభివృద్ధి వైపు నడిపించాయి. విద్యాసంస్థల్లో ఈ ఎన్నికల నుంచి ప్రేరణ, చెంతన్యం పొంది రాజకీయాలలోకి వచ్చిన అనేక మంది సాధారణ విద్యార్థులు నేడు భారత పార్లమెంటరీ రాజకీయ వ్యవస్థలో తమ ప్రభావాన్ని చూపుతున్నారు. అయితే 1988లో ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ నిజాం కళాశాలలో రెండు విద్యార్థి గ్రూపుల మధ్య ఘర్షణలో దేవేందర్ యాదవ్ అనే విద్యార్థి హత్య జరిగిందనే నెపంతో అప్పటి పాలకులు 6 ఎన్నికలపై నిషేధం విధించారు, విద్యార్థి సంఘ ఎన్నికల జరిగిన కాలంలో విద్యార్థులందరూ సామాజిక స్పృహతో చైతన్యంగా ఉండేవారు, నాణ్యమైన విద్యాబోధన డిమాండ్ చేయడంతో పాటు కాలేజీ, హాస్టల్ ఫీజులు సామాన్యుడికి అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వంతో పోరాటం చేసేవారు. విద్యా ప్రయివేటీకరణకు, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిచేవి. ప్రశ్నించేతత్వం ప్రతి విద్యార్థిలో ఉండటంతో విద్యా సంస్థలు బాధ్యతా యుతంగా, జవాబుదారీతనంతో పనిచేసేవి. అటు సామాజిక ఉద్యమాల్లోనూ విద్యార్థులు కీలకపాత్ర పోషించేవారు. నేడు విద్యార్థి ఎన్నికలు లేకపోవడంతో వారి డిమాండ్లను లేవనెత్తడం, ఆయా యాజమాన్యాలను, ప్రభుత్వాలను సంప్రదించి, పరిష్కరించడం సవాలుగా మారింది. ప్రొఫెసర్ల నియామకాలు లేవు. నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ కూడా అంతే. దీంతో యూనివర్సిటీలలో విద్యాబోధన నిలిచిపోయి పరిశోధనలు కుంటు పడ్డాయి. యూనివర్సిటీల ప్రతిష్ట మసకబారుతోంది. ప్రతి ఏడాది జరిగే విద్యార్థి సంఘం ఎన్నికల్లో అనేక సమస్యలు చర్చకు వస్తాయి. వివిధ బావజాలాల మధ్య స్నేహపూర్వక చర్చ-ఘర్షణ ఉంటుంది. ఇది గమనిస్తూ ఎన్నికల్లో పాల్గొనే సాధారణ విద్యార్థులు కూడా సమాజం పట్ల కొంత జ్ఞానాన్ని పెంపొందించుకొని మార్పు వైపు ప్రయాణించేవారు. విద్యార్థుల హక్కులకై, వారి సమస్యల పరిష్కారానికి యాజమాన్యాలతో, పాలక ప్రభుత్వాలతో నిత్యం సంప్ర దింపులు, పోరాటం కొనసాగడం వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందేవి. బహుజన సమూహాల విద్యార్థులు నాయకులుగా ఎదిగేవారు. ఇది ఇష్టం లేని పాలక వర్గాలే ఈ మూడున్నర దశాబ్దాలుగా ఎన్నికల వైపు తొంగిచూడటం లేదు. పైగా విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) కొనసాగిస్తూనే ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలను, సంఘాలను అణచివేస్తున్నారు. ఒకవైపు విద్యార్థి సంఘం ఎన్నికలపై నిషేధాన్ని కొనసాగిస్తూ, మరోవైపు విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలనడం మోసం చేయడమే. తక్షణమే విద్యార్థి ఎన్నికల నిర్వహణపై ముఖ్యమంత్రి దృష్టి సాదించాలి. అందుకు గతంలో భారత మాజీ ఎన్నికల అధికారి కె.యం లింగ్తో కమిటీ సూచనలు పరిగణనలోకి తీసుకో వాలి. దేశంలో విద్యా ప్రయివేటీకరణ వేగవంతమవుతున్నది. ఫీజుల దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నది. ప్రయివేటు యూనివర్సిటీల ఏర్పాటుకు మొగ్గుచూపు తున్నది. నిరుద్యోగం, కులం, మతం, ప్రాంతాల పేరుతో విద్వేషాలు సృష్టించడం కూడా పదకొండేండ్ల కాలంలో పరిపాటిగా మారింది. విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసే అనేక వైపరీత్యాలు జరుగు తున్నాయి. విద్యార్థులు, విద్యార్థి సంఘాలు కనీసం వారి హక్కుల కోసం గళం ఎత్తలేని అచేతన స్థితిలో ఉంటున్నాయి. విద్యార్థి సంఘం ఎన్నికల అంశం తెరమీదకు వచ్చినప్పుడల్లా పాలకవర్గాలు, ఆయా యూనివర్సిటీల యాజమాన్యాలు శాంతి భద్రతల అంశాన్ని సాకుగా చూపు తున్నాయి. శాంతిభద్రతలే సమస్యైతే సాధారణ ఎన్నికలు ఎలా నిర్వహిస్తున్నారు? ఇప్పటికైనా విశ్వ విద్యాలయాలు, కాలేజీల్లో ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యానికి అవసరమైన ప్రజా నాయకులను, సామాజికవేత్తలను దేశానికి అందించవలసిన ఆవశ్యకత ఉన్నది..

**వ్యాస కర్త: ఎర్రోళ్ల మహేష్**
**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు**



## జీవో 46 రద్దు చేయాలి -జీఓ ప్రజలను దగ్ధం చేసిన వైనం బిసి జేఏసీ నాయకులు

**సంగారెడ్డి, నవంబర్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జీవో 46 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక రెడ్లాస్ హెూటల్ ఎదురుంగా రహదారిపై దేశి నాయకులు పెద్ద ఎత్తున చెర్రీ జీవ బ్రతకడం దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం బీసీ లకు ఇచ్చిన హామీ మేరకు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లకు చట్ట బద్ధత కల్పించాలని. రాజ్యాంగసవరణ చేసిన బీసీ రిజర్వేషన్ లు 9 వ షెడ్యూల్ లో చేర్చాలని. తెలంగాణా ప్రభుత్వం వెంటనే అఖిల పక్షన్ని ఢిల్లీ కీ తీసుకెళ్లి ప్రధాన మంత్రి, రాష్ట్ర పతి ని బీసీ లకు 42 శాతం చట్ట బద్ధతకు కల్పించి స్థానిక సంస్థ ల ఎన్నికలకు వెళ్లేలా చర్యలు తీసుకోని వెంటనే 46 జి వో ను రద్దు చేసి బీసీ ల కు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమం లో బీసీ జే ఏ సి చైర్మన్ పి ప్రభుగౌడ్, కో ఆర్డినేటర్ వై అశోక్ కుమార్, వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీధర్ మహేంద్ర కన్వీనర్ మల్లికార్జున్ పాటిల్, కో కన్వీనర్ లక్ష్మి, మంగగౌడ్ నాగ రాణివీరమణి శృతిగౌడ్ బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు సాయి భాష నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగభూషణం గోపాల్ శ్రీనివాస్ పద్మశాలి విట్టల్ విశ్వపతి తదితరులు పాల్గొన్నారు.

## నేలను సారవంతం చేసే వాన పాములు చనిపోతాయి రైతులు వరి కొయ్యలు కాల్చవద్దు: ఏడిఏ నూతన్ కుమార్

**కల్హే ర్. 24. నవంబర్ ప్రజా జ్యోతి..**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని పంటలు వరి పంటలు పండించిన రైతులు తమ సారవంతమైన భూములకు. మంచి దిగుబడులు రావాలంటే కొన్ని సూచనలు కచ్చితంగా పాటించాలి. అవి కొన్ని కోతలు పూర్తి కావడంతో కొయ్యలను కాల్చవద్దని నారాయణఖేడ్ డివిజన్ వ్యవసాయ సహాయ డైరెక్టర్ (ఏడీఏ) నూతన్ కుమార్ రైతులకు సూచించారు. కల్హేర్ మండల పరిధిలోని కృష్ణాపూర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేశారు. రైతులకు పంట సాగు అంశాలపై అవగాహన కల్పించారు. వరి కొయ్యలను పొలంలోనే కలిగి దున్నాలని రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ. తహసీల్దార్. కే. శివ శ్రీ నివాస్

**కల్హే ర్. 24. నవంబర్ ఓప్రజా జ్యోతి.**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని పలు స్వయం సంఘాల మహిళలకు ఇంద్రమ్మ చీరలను. తసిల్దార్ కే శివ శ్రీనివాస్. ఎంపీడీవో మహేశ్వరరావు. ఎస్సై రవి గౌడ్ ఆధ్వర్యంలో. నారీ శక్తి చీరలను పంపిణీ చేయడం జరిగింది. తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను పథకాలను వెనుకబడిన తరగతులకు మహిళా మణులకు అత్యున్నత స్థానంలో చూడాలని అలాగే స్వయం అభివృద్ధి. చదువులో కూడా వెనుకబాటు తనం లేకుండా. ప్రతి ఒక్క మహిళ కచ్చితంగా పాటించి అత్యుత్తమ చదువులను చదవాలని కనీసం జ్ఞాన సంపద కలిగి ఉండాలని చదువుతో అన్ని రకాల సమస్యలను పరిష్క పరిష్కరించుకోవడానికి మార్గం సుఖం అవుతుందని తెలిపారు. నారీ శక్తి కోటీశ్వరులు చేసే ఉద్దేశంతో పలువురు మహిళా గ్రూపులకు చెక్కులను అందించడం జరిగింది . యువ నాయకుడు మరియు. ఎర్ర రవి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బృగుల పోచయ్య. సంయుక్తంగా మాట్లాడుతూ.మండలం ఏర్పడ్డ నాటి నుం తెలంగాణ ఆడబిడ్డలకు నాణ్యతతో కూడిన చీరలను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో హామీ ఇచ్చారు. దానికి అనుగుణంగా ఇచ్చిన మాట ప్రకారం పేదింటి ఆడబిడ్డకు



నేడు చీరలు పంపిణి చేస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళలను ఆర్థిక బలోపేతం చేసేందుకు ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుంది, బిఆర్ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో లక్షల కోట్లు అప్పు చేశారు. అభివృద్ధి మాత్రం జీరో చేశారు, వారు తెలపడం జరిగింది.రానున్న స్థానిక సౌంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రభుత్వానికీ. ఈ ప్రత్యేక కార్యక్రమానికి మహిళా మృతులు. కల్హే ర్. ఎంపీడీవో మహేశ్వరరావు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్. ఏటీఎం వంశీ. అధికారులు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం -మాజీ ఏఎంసీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి



**అందోలు, నవంబర్24, (ప్రజాజ్యోతి):** స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తూ మహిళల అభ్యున్నతి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఏఎంసీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ఆందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ లు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రేషన్ కార్డులో పేరు ఉండి 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రజా ప్రభుత్వంలో నాణ్యమైన చీరలను అందజేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహిళల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, సొంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించడంతోపాటు రాయితీతో రుణాలు అందించడం, వడ్డీ లేని రుణాలు అందించడం వంటి కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం చేస్తుందన్నారు. దేశ మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ని ఆదర్శంగా తీసుకుని మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించగలరని, ఆ దిశగా మహిళలందరూ అడుగులు వేయాలని, మహిళలు ఆర్థిక చైతన్యం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరేశం, కృష్ణ, వెంకయ్య, అంజయ్య, నర్సింలు, కె.ప్రభు, వి ప్రభు, వివో ఏ ఆంజనేయులు, మహిళా సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన తాసిల్దార్ అశోక్,ఎంపీడీవో సౌమ్య శ్రీ

### 16 లక్షలతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటుచేసిన జనరల్ సెక్రెటరీ నర్సింలు.



**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మండలంలోని హరిదాస్పూర్ గ్రామంలో సోమవారం ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, తాసిల్దార్ అశోక్, తాసిల్దార్ అశోక్ ఎంపీడీవో సౌమ్యశ్రీ ఆధ్వర్యంలో 16 లక్షలతో జనరల్ సెక్రెటరీ నరసింహులు ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్లను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ అశోక్ ఎంపీడీవో సౌమ్యశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. అదే చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.



## పేదలకు అండగా జోగిపేట లయన్స్ క్లబ్

### క్లబ్ అధ్యక్షుడు బి.రవి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ

**అందోలు, నవంబర్24, (ప్రజాజ్యోతి):** జోగిపేట లైన్స్ క్లబ్ తరచూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పట్టణ, పరిసర గ్రామాల ప్రజల మన్ననలు పొందుతుంది. నిరు పేదలకు అండగా నిలబడుతూ సమాజ శ్రేయస్సుపై తన వంతు కృషి చేస్తుంది. సోమవారం పట్టణంలోని జోగినాథ దేవాలయం, రోడ్డుపైన ఉన్న పేదలకు క్లబ్ అధ్యక్షుడు రవి శేఖర్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ.. చలి తీవ్రత పెరగడంతో రోడ్ల పక్కన ఆలయాల దగ్గర ఉండే పేదలకు చలి నుండి రక్షణ కల్పించేందుకు రగ్గులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సమాజ సేవలో లైన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ ఎ.రాంబాబు, కార్యదర్శి జి.సంతోష్, మాజీ అధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, సభ్యులు చంద్రశేఖర్, మధు సూధన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయి

### జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు




**కొల్చారం (ప్రజాజ్యోతి ) నవంబర్ 24: విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ** శ్రీనివాస్ రావు హెచ్చరించారు. సోమవారం కొల్చారం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాయంత్రం వాహనాల తనిఖీలు తప్పనిసరి. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేయాలన్నారు. గ్రామాల్లో సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ ఆవరణ పరిశుభ్రతపై సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, ఎలాంటి పెండింగ్స్ లేకుండా చూడాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సీసీ కెమెరాల పనితీరు గురించి కూడా ఎస్‌హెచ్ఓ నుండి వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ సాయంత్రం వాహనాల తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వాహణలో అంకితభావంతో పని చేయాలని, ఎవరికైతే ఏ విధులు కేటాయించబడ తాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. సిబ్బంది యొక్క పిల్లల చదువులను అడిగి తెలుసుకున్నా రు. విధుల పరంగా ఎలాంటి సమస్య ఉన్నా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. రానున్న ఎన్నికల సమయంలో పూర్తిస్థాయి సంసిద్ధతతో ఉండాలని, మండలాలు మరియు గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాల్లో జరిగే ఆసాంఘిక కార్యకలాపాలు, సామాజిక విఘాతం కలిగించే అంశాలపై సమగ్ర సమాచారం రాబట్టేందుకు పటిష్టమైన సమాచార వ్యవస్థను నిర్మించుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో ప్రజలకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, వుమెన్ హరాస్మెంట్ వంటి సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రూరల్ సీఐ జర్జ్ ఎస్సై అహ్మద్ మోహినొద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి - ప్రజలకు మీడియా వారధి



## తహసిల్దార్ అశోక్

### విలేకరులతో కలిసి మొక్క నాటిన తాసిల్దార్,ఎంపీడీవో.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**
మండలంలో నూతనంగా ఎన్నికైన మీడియా కమిటీ సభ్యులు శుక్రవారం తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్యశ్రీ, ఆర్ఐ రాజు, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్లను మర్యాదపూర్వకంగా రిపోర్టర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ..మీడియా సమాజానికి అద్దం పట్టే శక్తి అని, ప్రజల సమస్యలను వెలికితీయడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. సమస్యలను పాలకవర్గం, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా పాత్రఅమూల్యమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కూడా మీడియా వంతు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం మంచి సంప్రదాయం అని, ఇలాంటి కార్యక్రమాలు ప్రతి కార్యాలయం, ప్రతి గ్రామంలో కొనసాగాలని వారు సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది కీర్తన,నూతన మీడియా కమిటీ సభ్యులు, అధికారులు, గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.